

# సంఘం

—మధురాంతకం రాజారాం

సోమసుందరం గారింట్లో పెండ్లి. బంధువులతో కళ్యాణమందిరం క్రిక్కిరిసి పోయింది. విద్యుద్దీపాల వెలుగు వెల్లువలో మనుషులందరూ కాగితపు పడవల్లా కనిపిస్తున్నారు. పువ్వుల సువాసనలు. తాలింపుల ఘుమాయింపులు. పట్టు బట్టల రెప రెపలు. పలకరింపులు. ప్రసంగాలు. పరిహాసాలు - వాతావరణం ఒకటే కోలాహలంగా వుంది. చెప్పుకో దగ్గ పని ఏదీ లేకపోయినా ఆడ వాళ్ళూ, పిల్లలూ అటూ ఇటూ చెద

తిరిగేస్తున్నారు.

మగపెళ్ళి వారు దిగిన చోటు నుంచి పెళ్ళికొడుకును తీసుక రావ డం కోసం యింతకు ముసుపే కారు బయల్దేరింది. అదింక ఊరే గింపుగా తిరిగి రావడానికి కొంత ఆలస్యం గావచ్చు. అప్పుడిక తీరా మారా ఒక కునుకు తీపి లేవడాని కైనా వీలుండదేమో! ఎందుకంటే ఉదయం ఎనిమిదింటికే పెళ్ళి ముహూర్తం!

ఎడ తెరపి లేని సందడితో హోరెత్తిపోతున్న ఆ పెళ్ళి విడిదిలో హఠాత్తుగా కొత్త సంచలనం ఒకటి పొడసూపింది. ఏవైపు నుంచి వచ్చిందో తెలియదు, ఎవరి ద్వారా వచ్చిందో తెలియదు. ఆ వార్త క్షణాల్లో పెళ్ళి విడిదంతటా వ్యాపించింది.

అయస్కాంతం లాంటి దేదో ఉపయోగించి ఆకర్షించినట్టుగా బంధుజనం- అందులోనూ ఆడవా ళ్ళందరూ పెళ్ళిపందిరి క్రింద పోగై పోయారు. ఆపరేషను బల్లపైన వున్న రోగిని గురించి డాక్టర్లు మాట్లాడుకున్నట్టు, ఉరిశిక్ష పైన అప్పీలు చేసుకున్న నేరస్తుణ్ణి గురించి జడ్జీలు మాట్లాడుకున్నట్టు ఓ అరగంట సేపటివరకూ తీవ్ర స్థాయిలో చర్చలు కొనసాగాయి.

మహిళ లందరిలోను ఒక పెద్ద ముత్తయిదువ అందరికంటే పెద్ద గొంతుకతో కర్తవ్యాన్ని తేల్చి చెప్పేసింది. అంతటితో ఎక్కడి వారక్కడ తాము బసచేసి వున్న గదుల్లోకి దూసుకపోయి, తమతమ పెట్టెల్ని, పరుపుల్ని సర్దుకో సాగారు. మూక వుమ్మడిగా పెళ్ళిని బహిష్కరించా లన్నది వాళ్ల ఏక గ్రీవంగా తీసుకున్న నిర్ణయం. అవునుమరి! చూస్తూ చూస్తూ ఎవరు మాత్రం అనాచారాన్ని సహిస్తారు?

సోమసుందరంగారి బంధువులు ఆచారం కానిదాన్ని మన్నించరు. సాంప్రదాయం కానిదాన్ని సహిం చరు, పైగా యిప్పుడు జరగబో తున్నది సన్నదీ చిన్నదీ అయిన అనాచారమేమీ గాదు. సోమసుంద రంగారు తమ రెండో అమ్మాయి వాసంతికి పెళ్ళి చేస్తున్నారు. మంచిదే! సకుటుంబ పరివారంగా వచ్చి వధూవరులను ఆశీర్వదించి వెళ్లమని బంధుమిత్రుల కందరికీ పేరుపేరునా ఆహ్వానాలు పంపారు.

బాగానే వుంది. కానీ ఆయన బొట్టూ, కాటుకా పెట్టి తన పెద్ద కూతురు భారతిని గూడా పెళ్ళికి పిలుస్తున్నారని తెలిపివుంటే బంధు వుల్లో నూటికి తొంభై మంది ఈ

పెళ్ళికి వచ్చివుండేవారు కాదు.

ఎలా వస్తారండీ? భారతి చేసిన పనేమిటి? ఆమె ఇంటా ఒంటా లేని పని చేసింది గదా! కాకపోతే చదువు కోమని కాలేజీకి పంపితే, ఊరూ పేరూ, కులమూ గోత్రమూ మొదలైన వేవీ గమనించకుండా అక్కడ తానొకణ్ణి ప్రేమిస్తుందా చెప్పండి! ఇంకా నయం గ్రుడ్డిలో మెల్లగా వాళ్ళకథ 'ప్రేమ' తోనే ఆగిపోలేదు. పెళ్ళిగూడా జరిగింది. ఎందుకొచ్చిన పెళ్ళి! ప్రత్యేకించి అతడి దొక మతమని చెప్పడానికి వీల్లేదు. తండ్రి ఆంగ్లో ఇండియన్. తల్లి హిందూ వనిత. ఆ తల్లి ఈ కొడుకును అసలు సిసలు భారతీయుడుగానే పెంచిందట! పడదోపి పంగనామాలు వేసినట్టు కుమారుడికి "భాను ప్రకాష్" అని నామకరణం చేసింది. ఆమెతో లోకానికి వచ్చిన పేచీ ఏమీ లేదు. చిక్కంతా భారతి చేసిన పనిదగ్గరే వచ్చింది. ఇంతటి పనికి మాలిన పనిచేశాక యిక ఈ గడ్డ పైన వుండడానికి మనసు చెల్లింది గాదేమో, ఆమె భర్తగారి వెంట అమెరికా వెళ్ళిపోయింది. సోమసుందరం గారికి మొత్తం ఐదుగురు బిడ్డలు. అందులో ఒకర్ని మైనస్ చేసి తనకున్న బిడ్డలల్లా నలుగురేనని ఆయన వ్యవహరించడం పదిమందికీ ధర్మ సమ్మతంగానే కనిపిస్తూ వచ్చింది.

మరైతే అలాంటి పెద్దమనిషి యిప్పుడు వచ్చిన మమకారాలన్నింటినీ తిరగతోడుకుని అమెరికాలో వున్న పెద్ద కూతురికి పెళ్ళికి రమ్మని కబురు పంపిస్తారా? ఒకవేళ ఈయన రమ్మన్నాడే అనుకుందాం, ఆవిడ మాత్రం తగుదునమ్మా అని పెళ్ళికి బయల్దేరి వస్తుందా? వచ్చింది తానొక్కర్తే గాదు. ప్రేమించి పెళ్ళాడిన ఆ భర్త గారు సైతం ఆమె కొంగు బట్టుకునే విమానం దిగాడట! చాలని దానికి ఆ సతీపతుల వెంట వాళ్ళ పిల్లలుగూడా పెళ్ళికి హాజరేనట!

ఐతే ఆ దురాగతం కాస్తా నిరాఘాటంగా జరగడానికి మాత్రం వీల్లేకపోయింది. పెళ్ళి కోసమని వచ్చి భారతి హోటల్లో దిగిందని తెలిసేసరికి బంధువులు అప్రమత్తులైపోయారు. ఒకటి భారతి, రెండోది బంధులోకం. వీటిలో ఏది కావాలో కోరుకోమని వాళ్ళు నిష్కర్షగా సోమసుందరం గారికి అల్టిమేటం జారీ చేసేశారు.

"ఏం, పిదప కాల మొచ్చిందమ్మా! ఇలా జరగొచ్చునని మనం ఏనాడైనా విన్నామా? ఆడది హద్దు

దాటితే యిక గడపదాటి ఈవలకి రానివ్వనే గూడదు. కులం చెడిన ఆడది మళ్ళీ నలుగుర్లోకి రావడం గూడానా? ఎంత నామర్దా! ఎంత అప్రదిష్ట!!" అంటూ వాపోయింది తాయారమ్మ.

జీవితం ఎంత దుఃఖభాజనమైనప్పటికీ ఆడది హద్దు దాటనేగూడదని సాధికారంగా చెప్పగలిగే హక్కు తాయారమ్మకు నిస్సందేహంగా వుంది. తాయారమ్మ ఆమె తండ్రికి మూడో భార్య కూతురు. ఈమెకు పురిట్లో తల్లి చనిపోతే ఆ తండ్రి మూడు నెలలు తిరగకమునుపే నాలుగో పెళ్ళి చేసుకున్నాడు. సవతి తల్లి ఈమెను ఈ పొయిలో పెట్టి ఆ పొయిలోనుంచి తీస్తూ నానా యాతనల పాలు జేసింది.

భారీగా కట్నాలు, కానుకలు యిచ్చుకోడానికి మనసొప్పక వయసు ముదిరిన మేనమామకే ఇచ్చి. తండ్రి ఈ పీడను వదిలించుకోవాలనుకున్నాడు. అప్పటికే యిద్దరు పరకాంతల్ని వాళ్ళ బిడ్డలతో బాటు పోషిస్తూ వుండిగూడా, ఆ మేనమామ వంశం నిల్పడానికి వివాహం గూడా అవసరమే గదా అన్న సదుద్దేశంతో తాయారమ్మ మెడలో తాళిబొట్టు కట్టేశాడు. చాకిరీ చేసినందుకు మెప్పుగానీ, కన్నీళ్ళు పెట్టుకుంటే ఓదార్పుగానీ అంతెందుకు-తన ఉనికికి గుర్తింపే లేని మెట్టినింట్లో తాయారమ్మ ఎలా జీవించగలిగిందో ఊహించడం కష్టం. 'క్షమయాధరిత్రీ' అన్న మాటను సార్థకం చేయడానికి బహుశా భగవంతుడు తాయారమ్మ లాంటి వాళ్ళను సృష్టిస్తూ వుండవచ్చు.

"ఏ మాట కామాక్షే చెప్పుకోవాలి గదండీ! వాసంతి చాలా మంచి పిల్ల. దాని పెళ్ళి లక్షణంగా జరిగిపోతే చాలు. ఇంతలో ఈ భారతి ఒకతె, పెద్ద అవాంతరంగా దాపురించింది. ఈ సంగతి తెలిస్తే మగపెళ్ళివారు అసలీ పెళ్ళికి ఒప్పుకోరేమో!" అంటూ భయపడిపోయింది కామాక్షి. కామాక్షిని బాగా కలిగిన కుటుంబంలోనే యిచ్చారు. ఆమె భర్తకు లేని దుర్వ్యసనాలు లేవు. చెడు తిరుగుళ్ళతో కాలం గడుపుతూ అతడొక పూటయినా ఇంటిపట్టున ఉండడు. స్వతహాగా తన భర్త మంచివాడేననీ, అతడి నేవో గ్రహాలు పట్టి పీడిస్తున్నాయనీ కామాక్షి నమ్మకం. అందుకని ఆమె గుళ్ళకు వెళ్తుంది. దేవుళ్ళకు మ్రొక్కుతుంది. ప్రతి సన్యాసి పాదధూళినీ తలపైన చల్లుకుంటుంది. రాత్రివేళల్లో మౌనంగా

కన్నీరు కారుస్తుంది.కుండెడు కన్నీటికీ, బండెడు పాదధూళికీ రూపాంతరం కామాక్షి జీవితం. అయితే ఒకటి- భారతి ఆగమనం వల్ల వాసంతి పెళ్ళి ఆగిపోవచ్చునని కామాక్షి ఊహించడం మట్టుకూ వట్టి నిరాధారం. మగ పెళ్ళివారికి వాసంతి మంచిపిల్ల అవునో కాదో తెలియదు. వాళ్ళకది అనవసరం గూడా.సోమసుందరంగారు తానివ్వజూపినంత కట్నం యివ్వగలిగినంత వరకూ వాసంతి పెళ్ళి ఆగిపోయే ప్రసక్తి లేదు.

అయినా వచ్చిన బంధువులు పెళ్ళి జరగక మునుపే వెళ్ళిపోయారంటే ఎంత నామోషీ! సోమసుందరంగారు బెంబేలు పడిపోతూ నోట్లో నాలుకున్న ప్రతి వ్యక్తినీ బతిమాలుకోడం మొదలెట్టారు. "పెళ్ళన్న తర్వాత ఎందరోవస్తారు భారతి కూడా. అంతే ననుకోండి! ఆమె నా కూతురనుకోవద్దు. ఆమె వస్తుంది, ఇన్ని అక్షింతలు చల్లి తన పాటుసు తాను వెళ్ళిపోతుంది. ఈ మాత్రం తప్పిదాన్ని మీ రెలాగైనా పెద్ద మనసుపెట్టి మన్నన చేయక తప్పదు" అంటూ అంగలార్చుకున్నారు. కొందరు మధ్యవర్తులు గూడా యిక్కడ కలుగజేసుకోడంతో ఒక రకంగా పరిష్కారం కుదిరింది. భారతి తన కుటుంబంతో సహా పెళ్ళికి రావడమైతే రావచ్చు కానీ-కొత్త దంపతులకు నలుగులు పెట్టగూడదు. తలంబ్రాలు పోయ్యడానికి వీల్లేదు. సహపంక్తిలో వాళ్ళకి భోజనాలు నిషిద్ధం. అంతగా అవసరమనిపిస్తే ఉపాహారాలు, భోజనాలు హోటలుకే పంపించుకోవచ్చు.

సోమసుందరంగారికి పోయిన ప్రాణం తిరిగొచ్చినట్టయింది.

ఉదయం ఆరు గంటలకే సన్నాయిమేళం పెళ్ళివారిని మేలు కొలిపింది. స్నానాలు,ముస్తాబులు, కాఫీలు ముగించుకుని బంధువులందరూ పెళ్ళిపందిరి క్రిందకి వచ్చేసరికి. సూత్రధారణకు ఆలస్యమైపోతోందని పురోహితుడు పెళ్ళిపెద్దల్ని వేగిరిస్తున్నాడు.కానీ అక్కడెవరికీ సూత్రధారణపట్లగానీ, నవదంపతుల పట్లగానీ ధ్యాస వున్నట్టే లేదు. అన్ని కళ్ళూ ద్వారంవైపే చూస్తున్నాయి.

ఎనిమిది కింక అయిదు నిమిషాలుందనగా రోడ్డుపైన టాక్సీఆగింది. ఎంతో నిగ్రహంపైన ఉద్వేగాలకు ముకుదాళ్ళు వేసుకున్నందుకుగుర్తు. పందిరి క్రింద కూర్చున్న బంధువుల్లో కదలిక లేకపోవడం- క్షణాలు

బరువుగా దొర్లిపోతున్నాయి. ఉన్నట్టుండి గుమ్మానికి కడ్డంగా తళుక్కున ఓ మెరుపు మెరిసినట్టయింది. ఒక స్త్రీమూర్తి. పచ్చని పట్టు చీర. వాలుజడలో మల్లెపువ్వులు. నుదుట జ్యోతిలా వెలుగుతున్న బొట్టు. ముఖంలో ప్రసన్నత. పెదవుల పైన చిరునవ్వు. రవివర్మ చిత్రంలో లక్ష్మీదేవికి ప్రాణప్రతిష్ఠ చేసినట్టుంది. ఆమె లోపలికి వచ్చింది. చేతులు జోడించి పెద్దలందరికీ నమస్కరించింది. అప్రయత్నంగా ప్రతి నమస్కారాలు చేసిన వాళ్ళే ఎక్కువ. సగం దాకా పైకెత్తి, చేతులు క్రిందికి దించుతున్న జాగరూకుల సంఖ్య చాలా తక్కువ.

భార్యను వెన్నంటి లోపలికి వచ్చిన భానుప్రకాష్‌లోనైనా భార

---

# దయ్యం

(58వ పేజీ తరువాయి)

రావునే సపోర్టు చేసింది.

"నాకు నిద్ర వస్తోంది. మీరు తలుపులు గట్టిగా వేసుకు పడుకోండి కామేశ్వరిగారూ.... అనవసరంగా దయ్యాల గురించి ఆలోచించకండి.... వెళతాను గుడ్ నైట్" అని బయటకు వెళ్ళిపోయాడు కైలాసరావు. అతను బయటకు వెళ్ళిన ఓ నిముషానికి కరెంటు వచ్చింది.

కైలాసరావు తన గదిలోకి వెళ్ళేసరికి అతని రూమ్మేటు ధర్మరాజు కుర్చీలో కూర్చుని సిగరెట్ కాలుస్తున్నాడు.

"గ్రాండ్ సక్సెస్ రాజూ.... థాంక్యూ వెరీ మచ్.... అంతా మనం అనుకున్నట్టే జరిగింది" అన్నాడు కైలాసరావు నవ్వుతూ.

"థాంక్స్ చెబితే చాలదు. రేపు నా ఖర్చులన్నీ నువ్వే బేర్ చెయ్యాలి" అన్నాడు ధర్మరాజు.

తల వూపుతూ తనూ ఓ సిగరెట్ వెలిగించుకొని తల పైకెత్తిన కైలాసరావుకి గుమ్మం దగ్గర యిద్దరమ్మాయిలు కనిపించారు. ఒకామె కనకదుర్గ, మరో ఆమె కామేశ్వరి. కైలాసరావు పెదవుల మధ్య సిగరెట్ కిందపడిపోయింది. ధర్మరాజు కైలాసరావు పక్కకెళ్ళి మెల్లగా "మనం అనుకున్న మాటలకి వాళ్ళు నిజంగా కామేశ్వరీ, కనకదుర్గ అయితే, కోపగించుకోవలసింది, కాని నవ్వుతున్నారు." అన్నాడు.

కైలాసరావు కంగారుగా వారి పాదాల వంక చూశాడు. పాదాలు వెనక్కి తిరిగి వున్నాయి.

"బాబోయ్ దయ్యాలు" అంటూ కెవ్వున కేకపెట్టి కింద పడిపోయాడు. ✱

తీయం కానిదేదీ కానరావడంలేదు. అతడు చెంగులు జీరాడేటట్టుగా దోవతి కట్టుకున్నాడు. ఉల్లిపొర లాంటి పొడుగాటి లాల్చీ తొడుక్కున్నాడు.సిల్కు అంగవస్త్రాన్ని వల్లెవాటుగా వేసుకున్నాడు. అతడి చేతుల్లో రబ్బరు బొమ్మ లాంటి ఆడబిడ్డ. అటూ, ఇటూ ఇద్దరు మగబిడ్డలు. వాళ్ళు తమ తల్లిదండ్రులు పుట్టిపెరిగిన దేశాన్ని, తల్లివైపు బంధువుల్ని ఆశ్చర్యంతో పరిశీలనగా చూస్తున్నారు.

పసిపాపను మాత్రం తన చేతుల్లోకి తీసుకొని భారతి ఆడవాళ్ళకు దగ్గరగా వెళ్ళి కూర్చుంది.

భానుప్రకాష్ మగ బిడ్డలతో బాటు గోడవార వేసి వున్న కుర్చీల వైపు నడిచాడు.

"ఏమండీ! బామ్మగారూ! బాగున్నారా?" అంది భారతి. తాయారమ్మకు ఏనుగెక్కినంత సంబరమైపోయింది.

"గుర్తు తెలియడం లేదా అక్కయ్యా! నేను....భారతిని!" అంటూ ఆమె కామాక్షిని పలకరించింది.

"అబ్బే,తెలియకేం! తెలుస్తూనే వున్నావు" - తొట్రుబాటుతో తల్లక్రిందులైపోతూ అంది కామాక్షి.

"చూచారా? ఎంత గర్వమో! మాటవరస కిద్దరితో మాత్రమే మాట్లాడింది. మనం మాత్రం మనుషులం కాదూ?" అంటూ మిగిలిన వారిలో గుసగుసలు ప్రారంభమయ్యాయి.

తలపైకెత్తి పీటలపైన కూర్చున్న చెల్లెలి వైపు చూసింది భారతి. నవవధువు ముఖంలో కనిపించవలసిన పెళ్ళికళ లేవీ ఆ ముఖంలో కనిపించడం లేదు, అందుకు బదులుగా ఏదో ఆందోళన తాలూకు నీడలే ఆమె ముఖంలో పొరాడుతున్నాయి. భారతికి మనసు చివుక్కుమంది. తాను పెళ్ళికి రావడం వాసంతికి గూడా యిష్టం లేదేమో! నాన్నగారైనా వీలయితేనే రమ్మని వ్రాశారు ఉత్తరం.

ఆ మాత్రానికి యింత చొరవ తీసుకుని సముద్రాలు గడచి ఇంత దూరం రావడం తన పొరపాటు. కృంగిపోయిన ఉత్సాహంతో భారతి వేరొకవైపు చూడ్డానికి ప్రయత్నించింది. ఏ వైపు చూసినా నిశితంగా తూపుల్లాంటి చూపులే తనపైకి దొచ్చుకుని వస్తున్నాయి. అధిక్షేపణ తప్పితే అప్యాయత లేదు, అవహేళన తప్పితే ఆదరణ లేదు. ఇంతకన్నా ఏ సంతలోనైనా వెళ్ళి కూర్చోడం నయం! అక్కడ తన నీలా చూపు

లతో గ్రుచ్చి గ్రుచ్చి వేధించే వాళ్ళుండరు.....

ఆ రోజు మధ్యాహ్నం పెళ్ళి భోజనం హోటలు గదికి వచ్చింది. భానుప్రకాష్ మాత్రం పిల్లలతో కలిపి భోజనం చేశాడు. భారతి తన కాకలి కావడం లేదని మంచాని కంటిపెట్టుకుని పరుండిపోయింది.

గంట మూడు కాబోతుండగా ఫోను మ్రోగింది. ఒక నిమిషం మాట్లాడినతర్వాత ఫోను పెట్టేస్తూ అన్నాడు భానుప్రకాష్— "ఎవరో పత్రికల వాళ్లట భారతీ! నీతో ఇంటర్వ్యూ కావాలట! 'అమెరికాలో భారతీయ వనిత' అన్న విషయాన్ని సచిత్రంగా వేస్తారట! ఫోటోలు, గీటోలు కావాలంటారేమో! నువ్వు లేచి వెళ్ళి ముఖం కడుక్కొని, ముస్తాబు కావడం ఎందుకైనా మంచిది...."

తెల్లబోతూ భర్తవైపు అయోమయంగా చూచింది భారతి.

పత్రికా విలేఖరి ఫోటోగ్రాఫరుతో సహా తుఫానులా వచ్చిపడ్డాడు. అప్పటి కప్పుడే కాంప్లిమెంట్లు గూడా మరిపిస్తూ అతడు శరపరంపరగా ప్రశ్నల వర్షం కురిపించాడు—

"మీ భర్త....లో రీసెర్చిచేస్తున్నారు గదండీ! మరి మీరు....? అదే యూనివర్సిటీలో మీరు లైబ్రేరియన్‌గా వున్నారన్నమాట! బాగుంది....మరైతే మీ పిల్లలండీ! పెద్దబ్బాయిని ప్రయిమరీస్కూలుకు రెండో వాణ్ని కిండర్‌గార్డన్ స్కూలుకు పంపించి, చంటి బిడ్డను చిల్డ్రన్స్‌హోమ్‌లో దిగబెడతారు. సరే, మధ్యాహ్నాల్లో మట్టుకు ఎక్కడి వాళ్ళక్కడే భోజనం చేస్తారు....మళ్ళీ మీరందరూ యింటికి చేరుకోడం సాయంకాలానికే గదండీ! అన్నట్టప్పుడు మీకు వంట చేసుకునే ఓపిక వుంటుందటండీ? పాపం! పగటి పూట ఉద్యోగ కార్యకలాపాలతో అలసిపోయి వుండరూ?....ఏమిటేమిటీ? ఓ అర గంటలో అయిపోతుందంటారా భోజనం! అదెలాగండీ! ఓహో, మీ భర్త గూడా మీకు సాయం చేస్తారన్నమాట! అయినా ఏం విడ్డూరమండీ! మనదేశంలోనైతే మగవాళ్ళు కార్టూన్లలో మాత్రమే వంట చేస్తారు. చూడండి భారతీదేవిగారూ! ఏడెనిమిదేళ్ళ తర్వాత మీరు స్వదేశానికి తిరిగొచ్చారుగదా! ఇక్కడి మహిళా లోకంలో మీకు మార్పేదైనా కనిపించి వుంటే సెలవిస్తారా?"

భారతి నవ్వింది. "అప్పో వచ్చి యింకా రెండు మూడు

రోజులైనా కాలేదుగదండీ! వెళ్ళే లోగా వ్రాసి పంపుతాను లెండి" అంది.

పత్రికా విలేఖరి అంతటితో వదిలిపెట్టాడుకాదు. "భానుప్రకాష్ గారూ! పనిలో పనిగా మీతో ఇంకొక మనవి గూడా చేసుకోనలసి వుంధండీ!" అన్నాడు.

"చెప్పండి." అన్నాడు భానుప్రకాష్.

"ఏంలేదు. నేను మీ కోసమని బయల్దేరుతుండగా లేడీస్‌క్లబ్బు సెక్రెటరి కమలారాణి ఫోన్ చేసింది. ఈ రోజు సాయంకాలం ఓ సత్కార సభ ఏర్పాటు చేస్తున్నారట! ఎలాగైనా మిమ్మల్ని ఒప్పించమని కోరింది. దయతో మీరందు కొప్పుకోవాలి. భారతీదేవిగారికిది జన్మస్థలం గదండీ! ఒక విధంగా యిది పౌరసన్మానం లాంటిదనుకోవచ్చు...."

భానుప్రకాష్ భార్యవైపు చూశాడు. ఆమె కళ్ళల్లో కన్నీళ్ళు కమ్ముకుంటున్నాయి.

క్లబ్బులో జరిగిన సభకు గొప్ప గొప్ప మహిళలు చాలామంది విచ్చేశారు. భారతీ - భానుప్రకాష్ లను ఆదర్శదంపతులుగాఅభివర్ణిస్తూ ఉపన్యాసాలు గావించారు. పెద్దపెద్ద పూలదండలతో ముంచి లేవనెత్తి, అభినందన పత్రాలు సమర్పించారు. సెక్రెటరి కమలారాణి వందన సమర్పణచేస్తూ—

"ఈ రోజు ఉదయం కళ్యాణ మందిరంలో భారతీదేవిగారి చెల్లెలు వాసంతికి పెళ్ళి జరిగింది. ఇప్పుడు క్లబ్ ఆవరణలో జరిగిన సత్కారాన్ని బట్టి చూస్తే భారతీదేవిగారికి గూడా పెళ్ళి జరిగినట్టే వుంది. భానుప్రకాష్ గారికి ముప్పై ఏళ్లు నిండి వుంటాయి గనుక దీన్ని అర్థషష్టిపూర్తిగా భావించవచ్చు" అని చమత్కరించింది.

సభనుంచి హోటలు గదికి చేరుకున్న తర్వాత అడిగాడు భానుప్రకాష్— "పొగడ్తలతో కడుపు నిండిపోయే వుండాలి. ఇక నాలుగైదు రోజులదాకా భోజనం లేకపోయినా పరవాలేదను కుంటాను. అవునా, భారతీ?"

భర్త రొమ్ముమైన తలదాచుకుంటూ వెక్కి వెక్కి ఏడ్చింది భారతి.

"ఛా!ఛా! తప్పుకదూ! ఊరుకో, వూరుకో" అంటూ సముదాయించాడు భానుప్రకాష్.

"వద్దుబాబూ! నాకిక్కడ ఊపిరాడడంలేదు. వీలయినంత త్వరగా తిరిగి వెళ్లిపోదామండీ!" అంది భారతి.